## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2018.**

## గుడిలో దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన **క్రైం.నెం.666/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులలో నిందితులైన విజయవాడ, కృష్ణలంక, తారకరామానగర్, రాణీగారి తోటకు చెందిన 1) పాకాల నాని(27), 2) తిరుమలపల్లి రాయుడ(20) మరియు కొత్తపేట, గంగానమ్మ గుడి శ్రీనివాస మహల్‌కు చెందిన 3) కళ్యాని సాయికుమార్(20)లపై ది.11.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు రెండు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, కృష్ణలంక, నేతాజీ బ్రిడ్జి సమీపంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో ది.26.09.2018న గుడి పూజారిగారు రాత్రి 9.30 గంటలకు పూజలు అయిన తరువాత తాళాలు వేసి తిరిగి మరుసటి రోజు అనగా ది.27.09.2018న ఉదయం 7.00 గంటలకు గుడి పూజారిగారు వచ్చి చూడగా గుడికి వేసినటువంటి తాళాంను మరియు హుండీకి వేసిన తాళాంను పై ముగ్గురు నిందితులు రాత్రి సమయంలో తాళాలు పగలకొట్టి హుండీలోని నగదును దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై బాదితుడు మాదాల వెంకటేశ్వర రావు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.శ్రీనివాస్ గారు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, కృష్ణలంక, తారకరామానగర్, రాణీగారి తోటకు చెందిన 1) పాకాల నాని(27), 2) తిరుమలపల్లి రాయుడ(20) మరియు కొత్తపేట, గంగానమ్మ గుడి శ్రీనివాస మహల్‌కు చెందిన 3) కళ్యాని సాయికుమార్(20)లను ది.30.09.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా విజయవాడ, కృష్ణలంక, తారకరామానగర్, రాణీగారి తోటకు చెందిన 1) పాకాల నాని(27), 2) తిరుమలపల్లి రాయుడ(20) మరియు కొత్తపేట, గంగానమ్మ గుడి శ్రీనివాస మహల్‌కు చెందిన 3) కళ్యాని సాయికుమార్(20)లపై కోర్టులో నేరం రుజువైనందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.11.12.2018న నిందితులకు రెండు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---